అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు



చందానగర్ : చందానగర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ ఎన్‌క్లేవ్ రోడ్డులోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఆదివారం చండీహోమం చేశారు. పూజలో ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు రఘునాథ్‌రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రసాదరావు గురుస్వామి, నాయకులు, ఓ.వెంకటేష్, కాజా, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

అధర్మంపై ధర్మం గెలుపే విజయదశమి



మాట్లాడుతున్న మోహన్‌కుమార్

శేరిలింగంపల్లి: అధర్మంపై ధర్మం యొక్క విజయమే విజయదశమి అని ఆర్ఎస్ఎస్ సంఘం సభ్యులు హెచ్.మోహన్‌కుమార్ అన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శేరిలింగంపల్లి గుల్‌మొహర్‌పార్కు కాలనీ ఆధ్వర్యంలో ఆదివారం విజయదశమి ఉత్సవాలను నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా డాక్టర్ కెఎస్ఎన్. నిఖిలేష్, ముఖ్య వక్తగా మోహన్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మోహన్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్‌లు కుటుంబ విలువలు కాపాడాలని, స్వదేశీ వస్తువులనే వాడాలని, పౌర విధులకు కట్టుబడి ఉండటం, పర్యావరణ పరిరక్షణ అవసరం అని అన్నారు.

'మనూ' పరిశోధక విద్యార్థికి పీహెచ్‌డీ

రాయదుర్గం: మనూ పరిశోధక విద్యార్థికి పీహెచ్‌డీ డిగ్రీని ప్రకటించారు. ఉర్దూ విశ్వవిద్యాలయంలోని జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగంలో పరిశోధక విద్యార్థి అజ్మల్ అలీఖాన్ 'జాతీయ, ప్రాంతీయ హిందీ వార్తా ఛానెల్స్ యొక్క తులనాత్మక అధ్యయనం: లక్నో యొక్క వీక్షకుల దృక్పథం' అనే అంశంపై ప్రొఫెసర్ మహ్మద్ ఫరియాద్ పర్యవేక్షణలో థీసిస్ సమర్పించారు. ఈ మేరకు ఆయనకు పీహెచ్‌డీని ప్రకటించారు.

బద్దం కొండల్‌రెడ్డికి సామాజిక సేవా యాక్టివ్ ఐకాన్ అవార్డు



శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి మదర్ సేవా సమితి ట్రస్ట్ చైర్మన్ బద్దం కొండల్‌రెడ్డికి సామాజిక సేవా యాక్టివ్ ఐకాన్ అవార్డు-2025ను అందుకున్నారు. శేరిలింగంపల్లి ప్రాంతంలో మదర్ సేవా సమితి ద్వారా 15 ఏళ్లుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు, బ్యాగులు, క్రీడా సామగ్రిని అందిస్తున్నారు. సమాజంలో ప్లాస్టిక్ నివారణకు గన్నీ బ్యాగులను 2016 నుంచి అందిస్తున్న నేపథ్యంలో తెలంగాణ గ్రీన్ సొసైటీ ద్వారా ఈ అవార్డుకు ఎంపిక చేశారు. శనివారం మలక్‌పేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొండల్‌రెడ్డికి ఈ అవార్డును అందించారు. ఈ సందర్భంగా కొండల్‌రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని సేవాకార్యక్రమాలను చేపడతామన్నారు.

సన్మానం



రామకృష్ణను సన్మానిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

చందానగర్ : సీపీఐ జాతీయ కార్యదర్శి వర్గ ఆహ్వానితులు కె.రామకృష్ణ ఆదివారం కొండాపూర్ చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్‌ను సందర్శించారు. వృద్ధాశ్రమంలో అరుణకుమారి, రాజు, ఝాన్సీ, సీనియర్ పాత్రికేయులు ఏబికె ప్రసాద్, వెలుగోలు సాంబశివరావులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ డైరెక్టర్ చెన్నకేశవరావు, సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించారు. కమిటీ సభ్యులు తమ్మారెడ్డి తానియా, డా. గోపిచంద్ పాల్గొన్నారు.

జాతీయ రహదారి.. గుంతలు

బాక్స్‌డ్రైన్ పనుల్లో అలసత్వం

తవ్విన గోతుల్లో చేరిన వర్షపు నీరు

ప్రమాదాలబారిన వాహనదారులు



వరద నీటితో నిండిన బాక్స్ డ్రైన్ గుంతలు

చందానగర్ : రోడ్డు విస్తరణ పనుల్లో నిర్లక్ష్యం తాండవిస్తోంది. దీంతో ప్రజలు ఇబ్బందులుపడుతున్నారు. హైదరాబాద్- ముంబాయి జాతీయ రహదారి విస్తరణలో భాగంగా చందానగర్‌లోని హనుమాన్ దేవాలయం నుంచి బీహెచ్ఈఎల్ వరకు రోడ్డుకు ఇరువైపులా బాక్స్ డ్రైన్‌లను నిర్మిస్తున్నారు. కానీ గుంతలు తవ్వి నెలలు గడుస్తున్నా పనుల్లో పురోగతి లేదు. ఒకవైపు వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో బాక్స్ డ్రైన్ కోసం తవ్విన గుంతలలో వరద నీరు చేరడంతో కాలువలను తలపిస్తున్నాయి. దీంతో జాతీయ రహదారిపై వెళ్లే భారీ వాహనాలు ప్రమాదాల బారిన పడుతున్నాయి. ఇటీవల లారీ, ట్రక్కులు, కార్లు గుంతలో దిగబడ్డాయి. క్రేన్ సహాయంతో బయటకు తీశారు. పైప్‌లైన్ వేసిన తర్వాత మట్టిని తీయడం మరిచారు. ఇప్పుడు బాక్స్ డ్రైన్ కోసం గుంతలు తీశారు. అవి ఎక్కడి పనులు అక్కడే ఉండిపోయాయి. దీంతో స్థానిక ప్రజలు, వాహనదారులు, వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఓవైపు ట్రాఫిక్ సమస్య నెలల తరబడి పనుల్లో జాప్యంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా త్వరితగతిన పైప్‌లైన్ పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

- రోడ్డు విస్తరణ పనుల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి
- రహదారి బురద కాకుండా ఎప్పటి కప్పుడు మట్టిని తొలగించాలి
- దుకాణాల ముందు అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి
- వాహనదారులు, పాదచారులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ దారిని సిద్ధం చేయాలి.

నెలలు గడుస్తున్నా పనులు సాగడం లేదు



చందానగర్ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా మొన్నటి వరకు పైప్‌లైన్ పనులు చేశారు. తిరిగి బాక్స్ డ్రైన్ పనులు ప్రారంభించి గుంతలు తవ్వి వదిలేశారు. నెలలు గడుస్తున్నా పనులు ముందుకు సాగడం లేదు.

-డి.రామయ్య, చందానగర్

బురదలోనే వెళ్తున్నాం



నెలలు గడుస్తున్నా చందానగర్ జాతీయ రహదారిపై మట్టిని తొలగించడం లేదు. దీనికితోడు గుంతల రోడ్డుతో సతమతమవుతున్నాం. రోడ్డు దాటాలంటే బురదలో నుంచి వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. అధికారులు స్పందించాలి.

-జగన్ యాదవ్, చందానగర్



చందానగర్‌లో రోడ్డు విస్తరణలో అసంపూర్తిగా ఉన్న బాక్స్ డ్రైన్ పనులు



చందానగర్ జాతీయ రహదారిపై మట్టి కుప్పలు

ఆర్ఎస్ఎస్ వందేళ్ల వేడుక

రాయదుర్గం: రాష్ట్రీయ స్వయం సేవక్‌సంఘ్ 100 సంవత్సరాల వేడుకలను గచ్చిబౌలి డివిజన్ టెలికామ్‌నగర్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ ప్రముఖ్ బాలాజీ, ఐటీ ప్రముఖ్ దుబ్బాక విష్ణువర్ధన్ ముఖ్యఅతిథుగా పాల్గొని మాట్లాడుతూ శక్తి, ఉపాసనకు ప్రతీకగా నిలిచే విజయదశమి పర్వదినం సందర్భంగా ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం అందరూ గర్వించాల్సిన అంశమన్నారు. కార్యక్రమంలో ఉత్సవ అధికారి భరత్‌భూషణ్, బస్తీ ప్రముఖ్ దినేష్‌యాదవ్, స్వయం సేవకులు అనురాగ్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, ఆకాశ్, హేరామ్‌మిశ్రా, గోపాల్ పాల్గొన్నారు.



భగత్‌సింగ్ అడుగుజాడల్లో నడవాలి

మియాపూర్ : భగత్‌సింగ్ స్ఫూర్తితో యువజన సమస్యలపై పోరాటం చేయాలని ఏఐఎఫ్‌డీవై నాయకులు మధుసూదన్, దశరథ్ నాయక్ పిలుపునిచ్చారు. మియాపూర్ ఎంఏనగర్ కాలనీలో షాహిద్ భగత్‌సింగ్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్‌డీవైం నాయకులు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఐఎఫ్‌డివై గ్రేటర్ నాయకులు శ్రీనివాసులు, సుల్తానాబేగం, నర్సింహ, అంగడి పుష్ప, శివాని తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఏర్పాట్ల పరిశీలన

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రాపురం పట్టణంలోని సండే మార్కెట్‌లో సోమవారం సాయంత్రం నిర్వహించనున్న బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను ఆదివారం కార్పొరేటర్ బి.పుష్ప, జీహెచ్ఎంసీ అధికారులతో కలసి పరిశీలించారు. అనంతరం బతుకమ్మ ఘాట్ వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రామచంద్రాపురంలో సోమవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని అందులో ఉత్తమ బతుకమ్మను ఎంపిక చేసి నగదు బహుమతులందిస్తామన్నారు.

ప్రతి ఇంటికీ మంచినీరు



మంచినీటి సరఫరాను ప్రారంభించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: ప్రతి ఇంటికీ స్వచ్ఛ నీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేట మైత్రి విల్లాస్ కాలనీలో ఆదివారం మిషన్ భగీరథ మంచినీటి సరఫరాను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించేందుకు నూతన రిజర్వాయర్లు నిర్మించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అమీన్‌పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహగౌడ్, సీఐ నరేష్, మాజీ సర్పంచ్ కృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి, దశరథ్‌రెడ్డి, రాజు, శ్రీకాంత్, కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ప్రతీకగా అమీన్‌పూర్ మున్సిపాలిటీ

పటాన్‌చెరు: అమీన్‌పూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దుతున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని బంధం కొమ్ము, టైలర్స్ కాలనీ, వందనపురి కాలనీ, మల్లికార్జున హిల్స్, సృజనలక్ష్మీ నగర్ కాలనీలలో మూడు కోట్ల 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు,. యూజీడీ పనులకు ఆదివారం స్థానిక నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరవేగంగా విస్తరిస్తున్న అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామన్నారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపామని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహగౌడ్, మున్సిపల్ కమిషనర్ జ్యోతిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెరువులు, కుంటలు కళకళ



మత్తడి పారుతున్న జంగంపేట వాగు

వర్షాల ధాటికి దెబ్బతిన్న రోడ్లు

జిన్నారం (పటాన్‌చెరు): ఎడతెరిపి లేని వర్షాలతో చెరువులు, కుంటలు నీటితో కళకళలాడుతున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిన్నారం.. గుమ్మడిదల మున్సిపాలిటీల పరిధిలోని చెరువులు నీటితో నిండుగా మారాయి. జిన్నారం అక్కమ్మచెరువు రాయని చెరువు మత్తడి పారాయి. కొడకంచి అమ్మ చెరువు, ఊట్ల చెరువులు నిండిపోయాయి. పలు చెరువులకు గండ్లు పడడంతో మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేశారు. కాగా ఇటీవల కురిసిన వర్షాలకు తోడు మరోసారి వర్షాలు కురవడంతో నాట్లు వేసిన పంట పొలాలు వరదనీటిలో మునిగాయి.

రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిపివేత

భారీ వర్షాలకు ఉమ్మడి జిన్నారం. గుమ్మడిదల మున్సిపాలిటీల పరిధిలోని రోడ్లు ధ్వంసమయ్యాయి. పలు గ్రామాలకు చెందిన ప్రధాన రహదారులు గుంతల మయంగా మారాయి. గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం రోడ్డు పాడైంది. ప్రధాన రోడ్డు ఇదివరకే కురిసిన వర్షాలకు భారీ గుంతలు ఏర్పడి కంకర తేలడంతో రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని జంగంపేట- జిన్నారం రహదారిలో వరద ఉధృతికి రాకపోకలు నిలిపివేశారు. సమస్య పరిష్కారానికి అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఇరు గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రస్తుతం రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిపివేశారు. ఇక శివానగర్ రోడ్డు నరకప్రాయంగా తయారైంది. భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను బాగు చేయాలని ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

వైద్యసేవలు అందుబాటులో ఉండాలి

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి



గచ్చిబౌలి: ప్రతి ఒక్కరికీ వైద్య సౌకర్యాలు అందేలా ప్రయత్నాలు జరగాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. కొండాపూర్‌లోని బొటానికల్ గార్డెన్స్‌వద్ద క్లినిక్‌ను ప్రారంభించారు. చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ క్లినిక్స్ సమగ్ర వైద్య సేవలను అందించడం సంతోషకరమన్నారు. పార్లమెంటు మాజీ సభ్యుడు సురేష్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో క్లినిక్స్ డెర్మటాలజిస్ట్ డాక్టర్ ద్రోణంరాజు విభు, కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ పుష్పక్ రెడ్డి, కన్సల్టెంట్ సైకియాట్రిస్ట్ సెక్సాలజిస్ట్ డాక్టర్ కంభంపాటి శ్రీనివాస్, కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ కృష్ణ, వైద్య బృందం పాల్గొన్నారు.

మహా చండీదేవిగా దుర్గామాత



రాయదుర్గంలో..



ఊరపోచమ్మ



శివసాయిక్షేత్రంలో..

శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారు మహా చండీదేవిగా దర్శనమిచ్చారు. గచ్చిబౌలి శివసాయిక్షేత్రంలో చండీహోమం, పూర్ణాహుతి చేశారు. రాయదుర్గంలోని మండపం వద్ద సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు, అన్నప్రసాద వితరణ చేశారు.

– శేరిలింగంపల్లి జోన్‌బృందం



గాజుల అలంకారం



మసీదుబండలో అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే గాంధీ



పూర్ణాహుతి



రాయదుర్గం మండపం వద్ద..



చందానగర్‌లో.. స్థానికులు



లింగంపల్లిలో..

వ్యాయామం, ఆహార నియమాలతో గుండె జబ్బులను నివారించవచ్చు



బైక్ ర్యాలీ ,ప్రత్యేక ప్యాకేజీని ప్రారంభించిన ఏసీపీ కె.చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు

మాదాపూర్: నేడు గుండె జబ్బులు వేగంగా పెరుగుతున్నాయని మెడికవర్ ఆస్పత్రుల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ శరత్‌రెడ్డి తెలిపారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ఆదివారం మాదాపూర్ మెడికవర్ హాస్పిటల్ వద్ద బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాదాపూర్ డివిజన్ ట్రాఫిక్ ఏసీపి కె.చంద్రశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా డాక్టర్ శరత్‌రెడ్డి మాట్లాడుతూ క్రమం తప్పని వ్యాయామం, సమతుల ఆహారం, ఆరోగ్య పరీక్షల ద్వారా గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవాలన్నారు. రూ.999 హెల్త్ చెకప్ ప్యాకేజీని ప్రకటించినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఆస్పత్రుల చీఫ్ బిజినెస్ ఆఫీసర్ మహేశ్ డెగ్లూర్కర్, బిజినెస్ హెడ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లిలో..

శేరిలింగంపల్లి: ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగాఆ దివారం ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి హుడా ట్రేడ్ సెంటర్ కాలనీలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిటిజన్ హాస్పిటల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ పాతూరి అవినాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం వ్యాయామం, ఆహార నియమాలతో గుండె వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రొ. జయంత్ కుమార్, కాలనీవాసులు నరసింహారావు, వేణుమోహన్‌రావు, పాండురంగయ్య, కాశీ విశ్వనాథ్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



పటాన్‌చెరు టౌన్: మున్సిపాలిటీల పరిధిలో నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి జాతీయ రహదారి నుండి విజేత కాలనీ వరకు ఒక కోటి 30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఉపేందర్, సీనియర్ నాయకులు దశరథ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కమిషనర్ అజయ్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్, మేరాజ్‌ఖాన్, కిట్టు, రామకృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకలు



కాంటినెంటల్ ఆస్పత్రిలో...



చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్‌లో..



రాయదుర్గం: నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఏరియా కాంటినెంటల్ ఆస్పత్రిలో ఆదివారం బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆస్పత్రి యాజమాన్యం, డాక్టర్లు, వైద్య బృందం ఉత్సాహంగా పాల్గొన్నారు.

సీఆర్ ఫౌండేషన్‌లో..

చందానగర్ : దసరా ఉత్సవాలను పురస్కరించుకొని కొండాపూర్‌లోని చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్‌లో ఆదివారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ఐటీ సంస్థల యువతి యువకులు (వీటీవీఓ.) వృద్ధాశ్రమంలో బతుకమ్మ ఆటలు ఆడి పెద్దలను ఉత్సాహపరిచారు.

మియాపూర్‌లో..

మియాపూర్: సితార గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంలో ఆదివారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకలకు కార్పొరేటర్ మంజుల హాజరయ్యారు.